మహిళల రక్షణే షీటీమ్స్ ప్రధాన కర్తవ్యం: సిపి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:
మహిళలరక్షణే షీటీమ్స్ ప్రధాన కర్తవ్యమని..మహిళల రక్షణకు పెద్దపీటవేస్తూ, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలందించడం జరుగుతుందని సిపి డాక్టర్ బి.అనురాధ తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ బాలికలు, మహిళలు మౌనంవీడితే విజయంసాధించినట్లేనని తెలిపారు. ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ అయినా, ఎటువంటి అవమానానికిగురైనా వెంటనే జిల్లా షీటీమ్ వాట్సాప్ నంబరు 8712667434కు కాల్ చేయాలన్నారు. జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ డివిజన్‌లలో షీటీమ్స్ పనిచేయడం జరుగుతుందన్నారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 కాల్ చేసి తక్షణ పోలీసు సహాయం పొందాలన్నారు. పోక్సో, లైంగిక వేధింపులకు గురైన మహిళలకు, బాలికలకు భరోసాసెంటర్ భరోసానిస్తుందన్నారు. మహిళలకు అండగా స్నేహిత మహిళ సపోర్టుగా ఉంటుందన్నారు. మహిళలు గృహహింసకు, కట్నం తదితర అంశాలపై వేధింపులకుగురైతే సపోర్ట్ సెంటర్ 9494639498కు ఫోన్‌చేసి సమాచారం అందించాలన్నారు.

ఢీకొన్న రెండు ద్విచక్ర వాహనాలు

-ఒకరి మృతి, ఇరువురికి గాయాలు

పుల్‌కల్, అక్టోబరు 4, ప్రభాతవార్త: మండలపరిధిలోని పెద్దారెడ్డిపేట గ్రామశివారులో రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతిచెందగా మరొకరు గాయాలకుగురైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే, సదాశివపేటమండలంలోని మలపాడ్‌గ్రామానికి చెందిన మన్నె మల్లేశం(45), అందోల్ మండలపరిధిలోని అక్కన్‌పల్లిగ్రామ రైతువద్దకు వ్యవసాయపనుల కోసం ఎడ్లను అద్దెకు తీసు కుని పనులు పూర్తిచేసుకుని తన అన్నతో కాలినడకన ఎడ్లనుపంపించాడు. ఎడ్లను వదిలేందుకు వెళ్లిన అన్ననుతీసుకువచ్చేందుకు ద్విచక్రవాహనంపై పెద్దారెడ్డిపేటకు వెళుతున్నక్రమంలో ఎదురుగా అందోల్ మండలినికిచెందిన నీరుడి గణేష్(22), నీరుడి ప్రవీణ్ (21)లు ద్విచక్రవాహనంపై వస్తుండగా రెండు వాహనాలు ఢీకొన్నాయి. ప్రమాదంలో మన్నె మల్లేశం అక్కడికక్కడే మృతిచెందగా గణేష్, ప్రవీణ్‌లకు బలమైనగాయాలు తగలడంతో, వారిని చికిత్సనిమిత్తం సంగారెడ్డిలో ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

మంత్రికి కార్పొరేటర్ దసరా శుభాకాంక్షలు


మంత్రి పొన్నం ప్రభాకర్‌కు దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ పుష్పనగేష్

రామచంద్రాపురం, అక్టోబరు 4, ప్రభాతవార్త:
రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజనర్సింహాలను, తెలంగాణ విప్, ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కురుమలను రామచంద్రాపురం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటి సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్, తెలంగాణ రాష్ట్ర షెపర్ట్ ఇండియా ఇంటర్నేషనల్ అధ్యక్షులు బూరుగడ్డ నగేష్ కురుమలు మర్యాద పూర్వకంగా కలుసుకుని దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు.

నిర్వాసితులకు రావాల్సిన ప్యాకేజీలు ఇప్పించండి

-మంత్రికి వినతిపత్రం అందజేసిన అశోక్‌కుమార్

మంత్రి దామోదర రాజనర్సింహకు వినతిపత్రం అందజేసిన అశోక్‌కుమార్

ములుగు, అక్టోబరు 4, ప్రభాతవార్త:
కొండపోచమ్మ సాగర్ నిర్మాణంలో భూములను కోల్పోయిన మండల పరిధిలోని మామిడ్యాల గ్రామానికి చెందిన నిర్వాసితులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వాల్సిన ప్యాకేజీలు పూర్తి స్థాయిలో ఇవ్వలేదని, నిర్వాసితులకు రావాల్సిన ప్యాకేజీలు ఇప్పించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు మామిడ్యాల గ్రామానికిచెందిన పొట్ట అశోక్‌కుమార్ శనివారం వినతిపత్రం అందజేశారు. సంగారెడ్డిలోని మంత్రినివాసంలో కలిసి వినతిపత్రం అందజేసిన అనంతరం అశోక్‌కుమార్ మాట్లాడుతూ, మామిడ్యాల గ్రామానికి చెందిన 18సంవత్సరాలు నిండిన వారికి, ఒంటరిమహిళలతోపాటు పలువురికి పూర్తిప్యాకేజీలు ఇప్పటివరకు రాలేదని, గత ప్రభుత్వం ఎన్నికల సమయంలో కొన్ని ప్యాకేజీలు ఇచ్చారని, ఇంకా ప్యాకేజీలు రావాల్సివుందని తెలిపారు. గత ప్రభుత్వంలో గ్రామానికి చెందిన ఓనాయకుడు పేద నిర్వాసితులకు కాకుండా అమెరికా, హైద్రాబాద్ తదితర ప్రాంతాల్లో నివాసం ఉంటున్నవారి నుండి పెద్దమొత్తంలో డబ్బులను తీసుకొని అధికారులతో కుమ్మక్కై వారికి ప్యాకేజీలు ఇప్పించారని ఆరోపించారు. నిరుపేదలు డబ్బులు ఇవ్వకపోవడంతో వారికిరావాల్సిన ప్యాకేజీలు ఇవ్వకుండా అన్యాయం చేశారని అన్నారు. నిర్వాసితులకు రావాల్సిన ప్యాకేజీలపై తహసీల్దార్, ఆర్డీవో పరిశీలించి కలెక్టర్‌కు పంపించగా కలెక్టర్ ఇప్పటివరకు ఆమోదించలేదని తెలిపారు. ఈవిషయంలో మంత్రి జోక్యంచేసుకొని నిర్వాసితులకు రావాల్సిన ప్యాకేజీలను వెంటనే ఇప్పించాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి మాట్లాడుతూ అర్హులైనవారికి ప్యాకేజీలు త్వరగావచ్చేలా చర్యలు తీసుకుంటానని తెలిపినట్లు అశోక్‌కుమార్ పేర్కొన్నారు.

నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన ఇద్దరు యువకులు

-కాపాడిన పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది

మంజీరాపాయ మధ్యలో చెట్టువద్ద వినయ్, సాయి

పాపన్నపేట, అక్టోబరు 4, ప్రభాతవార్త:
నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన ఇద్దరు యువకులను పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది కాపాడిన సంఘటన మండల పరిధిలోని నాగ్సాన్‌పల్లి శివారులోని ఏడుపాయల చెక్‌డ్యాం వద్ద శనివారం చోటుచేసుకుంది. స్థానికులు, పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.

హైద్రాబాద్ పట్టణంలోని కూకట్‌పల్లి ప్రాంతానికి చెందిన 20మంది యువకులు అమ్మవారివిగ్రహాన్ని నిమజ్జనం చేసేందుకు శనివారం ఏడుపాయలకు వచ్చారు. ఆలయసమీపంలో ఉన్న చెక్‌డ్యాం అవతలివైపు విగ్రహాన్ని నిమజ్జనంచేశారు. అనం తరం చెక్‌డ్యాం వద్ద స్నానంచేసేందుకు ఉపక్రమించిన వినయ్, సాయి అనే ఇద్దరు నదిపాయలోకి దిగారు. ఈక్రమంలో వినయ్ అనే యువకుడు కాలుజారి నీటిప్రవాహంలో కొట్టుకుపోతుండగా మరోయువకుడు సాయి కాపాడేందుకు ముందుకువెళ్లగా, ఇద్దరూ ప్రవాహంలో కొంతదూరం కొట్టుకుపోయి నీటిమధ్యలో ఉన్న చెట్లను పట్టుకొని ఆగారు. తోటి స్నేహితులు, స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందివ్వగా, సమాచారం అందుకున్న పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ క్యూఆర్టీ, పోలీసుసిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. ఉన్నతాధికారులకు సమాచారం అందించగా డిఎస్పి ప్రసన్నకుమార్, రూరల్ సిఐ జార్జి, అగ్నిమాపకకేంద్రం అధికారి వెంకటేష్ సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. ఫైర్, పోలీసుసిబ్బంది తాడుసాయంతో నదిలోకిదిగి ఇద్దరిని ఒడ్డుకు తీసుకువచ్చి, సంబంధీకులకు అప్పగించారు. ఈసందర్భంగా యువకుల ప్రాణాలు కాపాడిన అగ్నిమాపక, పోలీసుసిబ్బందిని తోటి స్నేహితులు, స్థానికులు అభినందించారు. ఈ సందర్భంగా మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ.. నీటి ప్రవాహాల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నిమజ్జనాలకు వచ్చేవారు నదీప్రవాహం వైపు వెళ్లొద్దని సూచించారు. పోలీసు అధికారుల సూచనలు పాటించాలన్నారు. వారితోపాటు రూరల్ సిఐ జార్జ్, క్యూఆర్టీ టీమ్, అగ్నిమాపక సిబ్బంది తదితరులున్నారు.

జోరు తగ్గిన మంజీర

పాపన్నపేట, అక్టోబరు 4, ప్రభాతవార్త:
ఏడుపాయల్లో శనివారం మంజీరానది జోరు తగ్గింది. సింగూరు నుండి 38,467 క్యూసెక్కుల నీరు వస్తుంది. దీంతో గతంలో పోలిస్తే ఏడుపాయల ఆలయం ముందు నుండి ప్రవాహం తక్కువగా కనిపిస్తుంది. అయిన్పటికీ ఆలయంలో నుండి నీరు ప్రవహిస్తుంది. దీంతో రాజగోపురం లోనే దుర్గమ్మతల్లికి పూజలు నిర్వహిస్తున్నారు.

'స్థానిక టికెట్'లకోసం ఆశావహుల వేట...!

-ధీటైన అభ్యర్థుల కోసం ప్రధాన పార్టీల అన్వేషణ
-ఒక్కో స్థానానికి ముగ్గురు, నలుగురి పేర్ల పరిశీలన
-ఆసక్తికరంగా మారిన స్థానిక ఎన్నికల రణం

టేక్మాల్, అక్టోబరు 4, ప్రభాతవార్త:
స్థానికసంస్థల ఎన్నికల షెడ్యుల్ ఖరారు కావడంతో ఆశావహ నేతలంతా టికెట్ల కోసం ముమ్మర ప్రయత్నాలు మొదలుపెట్టారు. ప్రధాన పార్టీలు అందరికీ ఓకే అంటున్నా చివరికి టికెట్ లక్కు ఎవరికి దక్కుతుందోనన్న టాక్ జోరుగా వినిపిస్తుంది. రిజర్వేషన్లు తారుమారుకావడంతో సీనియర్లకు అవకాశం లేకుండాపోయింది. దీంతో కొత్త నేతలపేర్లు తెరపైకి వస్తున్నాయి. ప్రస్తుతం పోటీ పడే అభ్యర్థులంతా కొత్తవారే కావడంతో ప్రధాన పార్టీలకు ఇదో కొత్తతలనొప్పిగా మారిందంటున్నారు. అంతేకాకుండా ఎవరైతే బాగుంటుందా అని ఆరా తీస్తున్నారు. రిజర్వేషన్ల ప్రకారం ధీటైన అభ్యర్థులను బరిలోకి దింపేందుకు ప్లాన్ చేస్తున్నారు. సామాజిక వర్గాలవారీగా మంచి పలుకుబడి ఉన్నవారిని బరిలోదింపాలని ప్రధాన పార్టీలు భావిస్తున్నాయి. మొదట ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలను నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో ప్రధాన పార్టీలు అభ్యర్థుల ఎంపికపై ప్రత్యేకదృష్టిని సారిస్తున్నాయి. టికెట్ల కేటాయింపులో ఏ సామాజికవర్గం నుంచి వ్యతిరేకతరాకుండా జాగ్రత పడుతున్నారు. మండలస్థాయిలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటుచేసి అభ్యర్థుల ఎంపికబాధ్యతను అప్పగించారు. అభ్యర్థుల ఎంపికలో ప్రధానపార్టీలు ఎత్తుకుపైయెత్తులు వేస్తున్నాయి. పార్టీ నాయకుల ద్వారా సర్వేలు చేయిస్తూ ధీటైన అభ్యర్థులు గురించి ఆరా తీస్తున్నాయి. ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు పార్టీ గుర్తులమీద పోటీ చేయాల్సి ఉండడంతో రాజకీయ పార్టీలకు ప్రత్యేక ప్రాధాన్యత కనిపిస్తుంది. మొత్తానికి గ్రామాల్లో స్థానిక ఎన్నికల సమరం రసవత్తరంగా మారింది. అధికారంలోకి వచ్చాక తొలిసారి నిర్వహిస్తున్న స్థానిక ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి రెఫరెండంగా మారనున్నాయి. అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. గెలుపు గుర్రాలను బరిలో నిలిపేందుకు ముమ్మర కసరత్తు చేస్తున్నాయి. ఈనెల 5లోపు అభ్యర్థుల జాబితాలను పంపించాలని సిఎం ఆదేశించడంతో పార్టీ నేతలు అభ్యర్థుల ఎంపికలో బిజీబిజీగా మారిపోయారు.

గెలుపే లక్ష్యంగా ముందుకు..
ప్రధానపార్టీలన్ని స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తున్నాయి. కాంగ్రెస్, బిఆర్ఎస్‌పార్టీల మధ్యనే ప్రధాన పోటీ కనిపిస్తుంది. అక్కడక్కడ కారుపార్టీ కొంత బలంగానే ఉన్నా మెజార్టీ స్థానాలలో గెలిచే అవకాశం లేదంటున్నారు. ఇందుకు బలమైన అభ్యర్థులను రంగంలో దింపి జడ్పిపీఠంతో పాటు ఎంపిపి స్థానాలను కైవసం చేసుకోవాలని ఉవ్విళ్లూరుతుంది. టేక్మాల్ మండలంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నువ్వా? నేనా? అన్నట్లుగా ముందుకుసాగుతున్నాయి. కానీ క్షేత్రస్థాయిలో ఏ పార్టీకి ఎంత బలమన్నది ఫలితాల తర్వాతనే తేలిపోనుంది. ప్రధాన పార్టీలకు బలమైన క్యాడర్ ఉండడంతో స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నాయి. ప్రజా ఆర్థికబలమైన అభ్యర్థులను పోటీలో దింపి విజయం సాధించేందుకు రాజకీయపార్టీలు ఆరాటపడుతున్నాయి. అభ్యర్థుల ఎంపికే ప్రధానంగా స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బిఆర్ఎస్ పావులు కదుపుతున్నాయి.

ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి

-జిల్లా కలెక్టర్ హైమావతి

ఎస్ఎస్‌టి శిబిరాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

హుస్నాబాద్ రూరల్/అక్కన్నపేట, అక్టోబరు 4, ప్రభాతవార్త:
హుస్నాబాద్ మండలం జిల్లెళ్లగడ్డ గ్రామం వద్ద నేషనల్ హైవే రోడ్డ వెంబడిగల ఎస్ఎస్‌టి శిబిరాన్ని జిల్లా కలెక్టర్ కె.హైమావతి శనివారం ఆకస్మికంగాసందర్శించి వాహనాలపరిశీలన ప్రక్రి యను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రిజిస్టర్‌ను పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు 24/7 ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని పరిశీలన మొత్తం తప్పనిసరిగా వీడియోగ్రఫీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం అన్ని రిజిస్టర్‌లు మెయింటైన్‌చేస్తూ పారదర్శకంగా సక్ర మంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.

మీర్జాపూర్ పిహెచ్‌సి తనిఖీ...

మండలంలోని మీర్జాపూర్ పిహెచ్‌సిని జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరాతీశారు. పిహెచ్‌సిలో ఒక్కనర్సుతప్ప మిగతా సిబ్బంది స్రవంతి, మాధురీ, సరిత, శ్రీలత, పూల మ్మ, శ్రీకాంత్ విధుల్లో లేకపోవడంతో ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. రోగులకు అత్యవసర వైద్యసేవలు అందివ్వడమే పిహెచ్‌సి వైద్యుల విధి అని, గైర్హాజరు అయిన వారిపైన కఠినచర్యలు తీసుకోవాలని డిఎంఅండ్‌హెచ్‌ఓను ఆదేశించారు. అనుమతిలేకుండా గైర్హాజరుకావొద్దని హెచ్చరిం చారు. తహసీల్దార్ తరచూ పిహెచ్‌సిని మానిటర్ చేయాలని ఆదేశించారు.

రైతు ఉత్పత్తిదారుల సంస్థకేంద్రాన్ని సంద ర్శించిన కలెక్టర్ హైమావతి...

అక్కన్నపేట మండల కుందన్‌వానిపల్లిలోగల ప్రసిద్ధ రైతు ఉత్పత్తిదారుల సంస్థల కేంద్రాన్ని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జనుము విత్తనాలు, సీతాఫలాలు వారినుంచి కొనుగోలుచేసి వాటికి డబ్బులు అందజేశారు. వ్యవసాయరంగాన్ని అభివృద్ధిచేస్తున్నందుకు సంస్థ డైరెక్టర్ స్వామి రెడ్డి తదితరులను అమె అభినందించారు. అలాగే మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. అటెండన్స్, ఓపి రిజిస్టర్ తనిఖీచేశారు. డాక్టర్, సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. సీజనల్‌వ్యాధుల నిర్ధారణపరీక్షలు,మెడిసిన్స్ అందుబాటులో ఉంచుకోవాలని, మెరుగైన వైద్యసేవలు అందించాలని మెడికల్ ఆఫీసర్‌ను ఆదేశించారు.

నర్సింహారెడ్డి సస్పెన్షన్ అవాస్తవం

-మంత్రి వివేక్-ఎంపి సురేష్‌శెట్కార్


మంత్రి వివేక్, ఎంపి శెట్కార్, డిసిసి అధ్యక్షులతో కాంగ్రెస్‌నేతలు

జహీరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:
జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డిని పార్టీ పదవి నుంచి సస్పెండ్ చేసినట్లు వచ్చిన వార్తలో వాస్తవం లేదని ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, జహీరాబాద్ ఎంపి సురేష్ కుమార్ శెట్కార్, డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మల జయప్రకాశ్‌రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు హైద్రాబాద్‌లో మంత్రి, ఎంపి, డిసిసి అధ్యక్షులను కలుసుకున్నారు. సమావేశంలో సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఉజ్వలరెడ్డి, మహ్మద్ తన్వీర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి. నర్సింహారెడ్డి సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిపి మాజీ ఉపాధ్యక్షులు రాములు, నాయకులు ధనసిరి మల్లికార్జున్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కుతుబొద్దిన్, నర్సింహారెడ్డి, పి.నాగిరెడ్డి, అక్బర్, జగన్మోహన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అక్బర్ గోరి, అరుణ్‌కుమార్, హ్మవర్ధన్‌రెడ్డి, నథానెయల్, జగదీశ్వర్‌రెడ్డి, ఇమామ్ పటేల్, నరేష్, బబ్లూ, అరబ్బీ, సుభాష్ యాదవ్, హన్మంత్‌రెడ్డి, జుబేద్ పటేల్, నర్సింహాయాదవ్, సోమప్ప తదితరులు పాల్గొన్నారు.

రహదారిపై అదుపుతప్పిన కారు

-నుజ్జునుజ్జయిన కారు-తప్పిన ప్రమాదం

సరాఫ్‌పల్లి వద్ద జాతీయ రహదారిపై అదుపుతప్పిన కారు

చౌటకూరు, అక్టోబరు 4, ప్రభాతవార్త:
161వ జాతీయ రహదారిపై కారు అదుపుతప్పి బోల్తాపడ్డ సంఘటనలో కారు నుజ్జునుజ్జవగా ప్రాణాలతో సురక్షితంగా ప్రయాణికులు బయటపడ్డారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని సరాఫ్‌పల్లిగ్రామ శివారుగుండా సంగారెడ్డి వైపు మెదక్ జిల్లా రేగోడ్ మండలం గజవాడగ్రామానికి చెందిన బండారు శంకర్ (టిఎస్15ఎంజి6644) కారులో వెళుతున్నక్రమంలో రోడ్డుపై నిలిచివున్న వర్షపునీటి గుండా వేగంగా కారు దూసుకు పోతుండగా కారు అదుపుతప్పింది. కారు రెండు ఎయిర్‌బెలూన్‌లు ఓపెన్‌కావడంతో డ్రైవర్ శంకర్ ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు విషయం తెలుసుకున్న ఎన్‌హెచ్ఎఐ పెట్రోలింగ్ వాహన సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని ధ్వంసమైన కారును రోడ్డుపై నుంచి తొలగించారు.

డ్రైవర్ నిర్లక్ష్యంతో రోడ్డు ప్రమాదంలో తల్లీ కూతురు మృతి-మరో ఇద్దరికి తీవ్రగాయాలు

బెజ్జంకి, అక్టోబరు 4, ప్రభాతవార్త:
విజయదశమి సంబరాలను మరువకముందే రోడ్డుప్రమాద రూపంలో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అప్పటివరకు తమ కళ్ళముందు ఆడుకున్న తన కూతురు, భవిష్యత్తుపై ఎన్నో ఆశలతో తోడునిలిచిన తనభార్య విగతజీవులుకావడం చూసి భర్త గుండెపగిలేలా ఏడ్వడం పలువురిని కంటతడిపెట్టించింది. మండలపరిధి తోటపల్లిగ్రామంలోని దేవక్కపల్లిగ్రామంలో రాజీవ్‌రహదారిపై శనివారంజరిగిన రోడ్డుప్రమాదంలో తల్లీకూతుర్లు మృతి చెందగా తండ్రితోపాటు మరో కూతురుకు తీవ్ర గాయాలైనాయి. సిద్దిపేట ఎసిపి రవీందర్‌రెడ్డి, ఎస్ఐ బి.సౌజన్య అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ జిల్లా బొమ్మకల్ గ్రామానికి చెందిన రామోజు సుమన్ తన భార్యా పిల్లలతో దసరాపండుగనిమిత్తం కోహెడమండలంలోని విజంపల్లిగ్రామంలోని తన బంధువుల ఇంటికి వచ్చి తిరుగు ప్రయాణంలో దేవక్కపల్లి గ్రామం వద్ద తన ద్విచక్రవాహనం నిలిపి పక్కనే ఉన్న సీతాఫలాలు కొనుగోలు చేస్తున్న క్రమంలో కరీంనగర్‌వైపు వస్తున్న టిజి02టి3141 నంబరుగల డిసిఎం వాహనాన్ని మద్యంసేవించి నడుపుతున్న ఆయుబ్‌ఖాన్ అతివేగంతో వాహనం ముందు ఉన్న వరికోత ట్రాలీని బలంగా ఢీకొట్టడంతో ఆ ట్రాలీ వేగంతో రోడ్డు పక్కనే నిల్చున్న మహిళ వీనరాణి(35), మనశ్వినిని ఢీకొట్టగా, వారు అక్కడికక్కడే మృతిచెందగా భర్త సుమన్, మరో కూతురు యశశ్విని, ట్రాక్టర్ డ్రైవర్‌కు తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. బాధితులను చికిత్సనిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని డిసిఎం డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

అలయ్‌బలయ్‌తో కులమతాల మధ్య ఆత్మీయత

-ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్

ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎంపి సురేష్‌శెట్కార్

జహీరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:
కులమతాల మధ్య ఆత్మీయ సమ్మేళనాలు, అలయ్ బలయ్‌లు ఆత్మీయతను పెంచుతాయని జహీరాబాద్ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ అన్నారు. శుక్రవారంరాత్రి పట్టణంలోని లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో బసవ మండపంలో ఏర్పాటుచేసిన దసరా పండుగ ఆత్మీయ సమ్మేళనానికి ఎంపి సురేష్‌కుమర్ శెట్కార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. 12వ శతాబ్దంలో మహాత్మా బసవేశ్వరుడు కులమతాలకు వ్యతిరేకంగా అనుభవ మండపం ఏర్పాటు చేసి కులరహిత సమాజం నిర్మాణానికి అనాడే విశ్వగురువు మహాత్మా బసవేశ్వరుడు కృషి చేసినట్లు గుర్తు చేశారు. మహాత్మా బసవేశ్వరుడు చూపిన బాటలోనే భారత రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సమాజంలోని అసమానతలు తొలగించేందుకు శ్రమించారని కొనియాడారు. బసవేశ్వరుడు, అంబేద్కర్ చూపిన బాటలో పయనించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని, ఆ బాటలోనే అందరూ నడవాలని ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ సూచించారు. కార్యక్రమంలో టిఎస్ ఐడిసి మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్, సిడిసి చైర్మన్, కాంగ్రెస్ నాయకులు హనుమంత రావు పాటిల్, సిద్దన్నపాటిల్, భాస్కర్‌రెడ్డి, శుక్లవర్ధన్‌రెడ్డి, బిజెపి నాయకులు గొల్ల భాస్కర్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్ గుప్తా, నాయకులు రాములు నేత, మాచ్‌నూర్ వెంకటేశం, రాష్ట్రీయ బసవ దళ్ అధ్యక్షులు శంకర్ పాటిల్, లింగాయత్ సమాజ్ అధ్యక్షులు రాజశేఖర్ శెట్కార్, కార్యదర్శి రేకుళ్గి సుభాస్ తదితరులు పాల్గొన్నారు.

జంటనగరాల్లో ఆర్టీసి బాదుడు

-ఆర్డినరీ, మెట్రోఎక్స్‌ప్రెస్, ఈఆర్డినరీల్లో అదనపు వసూళ్లు

-మొదటి స్టేజీకి రూ.5 నాలుగో స్టేజీ నుంచి రూ.10 పెంపు

-అలాగే మెట్రోడీలక్స్, ఈమెట్రో, ఎసి సర్వీసుల్లో

-మొదటిస్టేజీ రూ.5 రెండోస్టేజీ నుంచి రూ.10 అదనం

-రేపటి నుంచి అమల్లోకి రానున్న కొత్త ఛార్జీలు

హైదరాబాద్,అక్టోబర్ 4,ప్రభాతవార్త:

తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్థిక భారం మోయలేని తరుణంలో జంటనగరాల్లో ఆర్టీసి బస్సు చార్జీలను పెంచాలని నిర్ణయించకుకుంది. సిటీ బస్సుల్లో . మొదటి మూడు స్టేజీల వరకు రూ.5 పెంపు, నాలుగో స్టేజ్ నుంచి రూ.10 పెంపు వర్తించనుంది. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఈఆర్డినరీ, ఈ ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఈ పెంచిన ఛార్జీలు వసూలు చేస్తారు. అలాగే.. మెట్రో డీలక్స్, ఈమెట్రో, ఏసీ సర్వీసుల్లో మొదటి స్టేజీకి రూ.5, రెండో స్టేజీ నుంచి రూ.10 అదనపు ఛార్జీ వసూలు చేస్తారు. హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో నడిచే అన్ని బస్సుల్లో అదనపు ఛార్జీలు వసూలు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో 2,800 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను సమకూర్చుకునేందుకు టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం చర్యలు ప్రారంభించింది. రాబోయే రెండేళ్లలో దశల వారీగా ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టనుంది. ఎలక్ట్రిక్ బస్సుల మెలిక సదుపాయాల వ్యయాన్ని సమకూర్చుకునేందుకు సిటీ బస్సుల్లో అదనపు ఛార్జీని విధించేందుకు సర్కార్ అనుమతి ఇచ్చింది.ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 25 డిపోలు ఉన్నాయి. అందులో 6 డిపోల పరిధిలో 265 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తుండగా.. ఈ ఏడాదిలో అందుబాటులోకి రానున్న మరో 275 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆర్థిక భారాన్ని మోయలేం.. అందుకే చార్జీలు పెంచాల్సి వస్తోందని టీజీఎస్ఆర్టీసీ అంటోంది.

ఆరోగ్యశ్రీ ప్రతి ఒక్కరికి శ్రీరామరక్ష

లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న దృశ్యం

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 4, ప్రభాతవార్త

ప్రజాస్వామ్యంలో ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటేనే దేశం బాగుంటుందని బలమైన సమాజ నిర్మాణానికి దోహద పడుతుందన్న ఉద్దేశ్యంతో రెండు దశాబ్దాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ రాష్ట్రంలో కోట్లాది మంది పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్యానికి శ్రీరామ రక్షగా నిలుస్తుందనీ టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలానగర్ డివిజన్ లోని సాయి నగర్ ప్రాంతానికి చెందిన పాలడుగు వెంకటకృష్ణా గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలుసుకుని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ దృష్టికి తీసుకురాగా వారు వెంటనే వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని తక్షణమే స్పందించి సదరు వ్యక్తికి ముఖ్యమంత్రి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 8,80,000.00 విలువ గల చెక్కును బండి రమేష్ వారి స్వగృహానికి స్థానిక నాయకులు కార్యకర్తలతో చేరుకుని చెక్కును అందించారు.కార్యక్రమంలో కూకట్‌పల్లి టిడిపి నాయకు డు చిలుకూరి చందు, వినాయక నగర్ నగర్ అధ్యక్షుడు సిద్దు, లక్ష్మణ్ , పుష్ప రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, యుగేందర్ రెడ్డి,పులి శివకుమార్ గౌడ్, శ్రీకాంత్ పటేల్, శ్రీనివాస్ గౌడ్, మధు, రామ్మోహన్‌రావు, భరత్, నరేందర్, మహేందర్, రేణుక, సాయి భారతి పాల్గొన్నారు.

అన్నపూర్ణేశ్వరి యోగ మాత ఆలయాన్ని సందర్శించిన రాజేశ్వరరావు

సద్గురు జగన్ గురూజీ ఆశీస్సులు అందుకుంటున్న వడ్డేపల్లి

కూకట్‌పల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త

దసరా పండుగ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గాజులరామరంలోని దేవి శ్రీ అన్నపూర్ణేశ్వరి యోగ మాత ఆలయాన్ని సందర్శించి మాత అన్నపూర్ణేశ్వరి దేవి దర్శనమును గావించారు. అనంతరం సద్గురు జగన్ గురూజీ వేద ఆశీర్వచనములతో ఆశీర్వదించగా, గాజులరామారంలోని శ్రీ యోగమాత అన్నపూర్ణేశ్వరి దేవి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖ సంతోషాలు, ఐశ్వర్యం, శాంతి నెలకొనాలని అమ్మవారి అనుగ్రహం ఉండాలని భక్తుల జీవితంలో అమ్మవారి దైవశక్తి, దైవకృప, రక్షణ, ఆనందం, శాంతి, సంపద, కోరికల నెరవేర్పు కలగాలని కోరుకుంటున్నానని రాజేశ్వరరావు తెలిపారు.

పేదలకు వరం ఉచిత వైద్య శిబిరం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

కొంపల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త

కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నందు "ఇస్మాయిలీ సివిక్" ఆధ్వర్యంలో ఇస్మాయిల్ కౌన్సిల్ ఫర్ సికింద్రాబాద్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు వరం... ఉచిత వైద్య శిబిరం అని అన్నారు. అనేక సంవత్సరాలుగా ఈ ఉచిత వైద్య శిబిరాలతో నిరుపేదలకు వైద్య సేవలు అందిస్తున్న ఇస్మాయిల్ సివిక్ సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా నిరుపేదలకు వైద్య సేవలు అందించేందుకు మరిన్ని శిబిరాలను "ఇస్మాయిలీ సివిక్" ఏర్పాటు చేయాలని, వారికి మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు పదికి పైగా ఆస్పత్రులు పాల్గొని దాదాపు 400 మంది నిరుపేదలకు తమ వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవితాశ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, నాయకులు జంధా కుమార్, సంగీతా రెడ్డి, వేణు యాదవ్, ఇస్మాయిల్ కౌన్సిల్ ఫర్ సికింద్రాబాద్ అధ్యక్షులు ఇక్బాల్ మందని తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబుని కలిసిన నాయకులు

దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

దుండిగల్, అక్టోబర్ 4, ప్రభాతవార్త

విజయదశమి పర్వదినం సందర్భంగా ఐటీ శాఖ రాష్ట్ర మంత్రివర్యులు జిల్లా ఇంచార్జ్ దుదిల్ల శ్రీధర్ బాబుని వారి నివాసంలో మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు వారితో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బొంగునూరి కిషోర్ రెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ ఓబిసి అధ్యక్షులు కుమార్ యాదవ్, దూలపల్లి సహకార బ్యాంక్ డైరెక్టర్ రాజు, మహేందర్ రెడ్డిలు కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

ముగిసిన శరన్నవరాత్రోత్సవాలు

చిక్కడపల్లి, అక్టోబరు 4 ప్రభాతవార్త:

చిక్కడపల్లి బాపూ నగర్‌లోని బాపుసే వక్ సమాజ్, శ్రీ రాజరాజేశ్వరి అమ్మ వారి ఆలయంలో జరుగుతున్న శరన్న వరాత్రోత్స వాలు ముగిసాయి. శివశ్రీ ఆనంద్‌స్వామి, శివశ్రీ ఈశ్వర్‌స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా పదకొండు రోజుల పాటు నిర్విరామంగా విశేషంగా పూజాది కార్యక్ర మాలు నిర్వహించారు. ఆ జగన్మాత ఆశీస్సులతో సకల సుఖాలు ప్రతి ఒక్కరికీ కలగాలని ఆశిస్తున్నానని అన్నారు. ఉత్సవాలను పురస్కరించుకుని భక్తులకు తీర్థప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఉత్సవాలు జరిగిన ప్రతిరోజు లలితాసహస్రనామ పారాయణ కుంకుమార్చన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం : మంత్రి పొన్నం ప్రభాకర్

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 4, ప్రభాతవార్త :

ప్రజా పాలన ప్రభుత్వంతో అభివృద్ధిలో ముందుకు వెళుతున్నామని హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం జూబ్లిహిల్స్ నియోజకవర్గం పరిధిలోని ఎర్రగడ్డ డివిజన్, యూసుఫ్‌గూడ డివిజన్‌లోని పలు అభివృద్ధి పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. నియోజకవర్గం పరిధిలోని ఎర్రగడ్డ డివిజన్ ఏజీ కాలనీ చౌరస్తా నుంచి నటరాజ్‌నగర్, శంకర్‌లాల్ నగర్‌లో రూ.2కోట్ల,16లక్షల వ్యయంతో, యూసుఫ్‌గూడ డివిజన్ గణపతి కాంప్లెక్స్ సాయి మనోహర్ అపార్ట్‌మెంట్స్ రూ.7కోట్ల 17లక్షల వ్యయంతో సిసిరోడ్లకు, కమ్యూనిటీ హాల్ స్టోరీజి నిర్వాహణ పనులకు శంకుస్థాపనలు చేశారు. రూ.70లక్షల వ్యయంతో హైదరాబాద్ మెట్రో పాలిటన్ నీటి సరఫరా, మురుగు నీటి బోర్డు నుంచి యూసుఫ్‌గూడ డివిజన్‌లోని శ్రీ కృష్ణానగర్ ఏ బ్లాక్‌లో 6వందల ఎమ్ఎమ్ మురుగునీటి ప్రధాన లైన్లపై దెబ్బతిన్న మాన్‌హోల్ పునర్నిర్మాణం, కృష్ణా నగర్ బి, సి బ్లాకుల్లో 2వందల ఎమ్ఎమ్ మురుగు పైప్‌లైన్ భర్తీ చేయడం, మాదురి హాస్పిటల్ లైన్‌లో, శాలి వాహన నగర్ వద్ద దెబ్బతిన్న 2వందల ఎమ్ఎమ్ బిఐఏ మురుగునీటి పైప్‌లైన్ భర్తీ చేయడం యూసుఫ్‌గూడ బస్తీ ప్రాంతాలలో దెబ్బతిన్న పైప్‌లైన్‌లను పునర్నిర్మాణ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో 60వేలకు పైగా నూతన రేషన్‌కార్డులు పంపిణీ చేశారని 2వందల యూనిట్ల ఉచిత విద్యుత్, 5వందలకి గ్యాస్ అందిస్తున్నామని తెలిపారు. జూబ్లిహిల్స్ నియోజక వర్గం అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అదేవిధంగా పేదలకు డబుల్ బెడ్‌రూంలు అందించామని ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందిస్తున్నామని ప్రజా పాలన ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధే ధ్యేయంగా ముందుకు పోతున్నామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీలు మీర్జా రహమత్ బెగ్ ఖాద్రి, మీర్జారియాజ్ హాల్ హాసన్ ఎఫండీ, కౌసర్ మొహినుద్దీన్, డిప్యూటి మేయర్ మోతె శ్రీలత, చైర్మన్లు ఇనగాల వెంకట్రామిరెడ్డి, డైరీ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గుత్తా అమిత్, జూబ్లిహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే వి నవీన్‌యాదవ్, అజారుద్దీన్,

ఎర్రగడ్డలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్.

కార్పోరేటర్ సీఎన్‌రెడ్డి, జోనల్ కమీషనర్ హేమంత్,ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు.

యూసుఫ్‌గూడలో.....

జూబ్లిహిల్స్ నియోజక వర్గంలోని యూసుఫ్‌గూడ, డివిజన్ మహమ్మదీయ ఫంక్షన్‌హాల్‌లో ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద మహిళా శక్తి మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్‌లను మంత్రి పొన్నం ప్రభాకర్ అందించారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో గత 10 సంవత్సరాలుగా ఉపాధి అవకాశాల కోసం ఎదురు చూస్తున్న కుట్టు మిషన్‌ల పంపిణీ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టడం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. శనివారం ఎర్రగడ్డ యూసుఫ్‌గూడ డివిజన్‌లలో లబ్దిదారులకు కుట్టుమిషన్‌లను పంపిణీ చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ఎన్నో మహిళా అభివృద్ధి పథకాలు కొనసాగిస్తున్నామని అన్నారు.

నవ్యనాటక సమితి "50వ అఖిల భారత సంగీత నృత్య పోటీలు"

చిక్కడపల్లి, అక్టోబరు 4 ప్రభాతవార్త:

స్వర్ణోత్సవ సంవత్సరమ్ ప్రముఖ సాంస్కృతిక సంస్థ నవ్య నాటక సమితి ఆధ్వర్యంలో "50 వ అఖిల భారత సంగీత నృత్య పోటీలు" నవంబర్ నెలలో వైభవంగా నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్షుడు వేమరాజు విజయ కుమార్, సమన్వయకర్తలు నిష్ఠల సుధామాల, మధుమతి కులకర్ణిలు తెలియజేసారు. శనివారంనాడు చిక్కడపల్లిలోని సమితి కార్యాలయంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ (గోడపత్రిక) ను రాష్ట్ర ఖజానా మరియు లెక్కల శాఖ ఉపసంచాలకురాలు జి. వసుంధర, పోటీల నిర్వాహక సంఘం సభ్యులు రజిత్ ఆకుల, డాక్టర్ కామిశెట్టి గోదాలక్ష్మి, డాక్టర్ ఇందిరా హేమలతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జి. వసుంధర మాట్లాడుతూ 1961 వ సంవత్సరం నుంచి మన సంస్కృతిని ప్రతిబింబించే శాస్త్రీయ సంగీత నృత్య రీతుల్లో యువకళాకారులను ప్రోత్సహిస్తూ, జాతీయ సమైక్యతకు కళారంగం ద్వారా తోడ్పడుతున్న నవ్య నాటక సమితి సాంస్కృతికరంగ సేవను ప్రశంసించారు.ఈ పోటీలను ఉత్తర దక్షిణ భారతదేశంలోని శాస్త్రీయ సంగీత, నృత్య రీతులైన ..హిందుస్తానీ సంగీతం గాత్రం, సితార్, తబలా, ..కర్ణాటక సంగీతం గాత్రం, వీణ, వయోలిన్, మృదంగం లలోనూ,..భరతనాట్యం, కూచిపూడి, కథక్ మరియు ఆంధ్రనాట్యం లలో వయస్సు అధారంగా యువకళాకారులను సీనియర్లు, జూనియర్లు, సబ్ జూనియర్లు గా విభజించి పోటీలను నిర్వహిస్తామని సుధామాల తెలియజేసారు.ఈ

నవ్యనాటక సమితి "50వ అఖిల భారత సంగీత నృత్య పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించిన దృశ్యం

పోటీలలో పాల్గొనే ఆసక్తి కలవారు దరఖాస్తు ఫారాలను, సిలబస్ మరియు పోటీల నియమ నిబంధనలు, అక్టోబర్ 5 నుంచి నవ్య నాటక సమితి వెబ్‌సైట్ నవ్యనాటకసమితి.ఓర్‌జి ద్వారా నుంచి పొందవచ్చు.

ఏది తినాలన్నా..కల్తీ కల్తీ

-పాలప్యాకెట్ నుంచి అల్లంపేస్ట్ వరకు అన్నింట్లో నకిలీలే..

-హోటళ్లు, పాస్ట్‌ఫుడ్‌సెంటర్లలో నాసిరకం నూనెలు

-మరిగించిన నూనెలను మళ్ళీ మళ్ళీ వాడకం -అనారోగ్యంతో ఆసుపత్రుల పాలవుతున్న ప్రజలు

హైదరాబాద్,అక్టోబరు 4,ప్రభాతవార్త:

నగరంలో కల్తీ ఆహారం కారణంగా ఆస్పత్రులకు వెళ్లేవారి సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతుంది. జిహెచ్ఎంసితో పాటు ఏప్రభుత్వ విభాగం దీనిపై శ్రద్ధ చూకపోవడంతో నగరంలో కల్తీకి అడ్డుకట్ట పడటం లేదు. అన్నిరంగాల్లో ముందంజలో నిలుస్తున్న హైదరాబబాద్ నగరం కల్తీలో కూడా నెంబర్‌వన్‌గా మారనుందా అనే అనుమానాలు తలెత్తున్నాయి. ముఖ్యంగా ప్రజా ఆరోగ్యంతో ముడిపడి ఉన్న నిత్యావసర వస్తువులను సైతం కృత్రిమంగా తయారు చేసి విక్రసిస్తున్నారు. హైడ్రోజన్ ఫెరాక్సైడ్ వంటి కెమికల్స్‌ను కలిపి తయారు చేస్తున్నారు. అల్లం, కారం, పసుపు, జిలకర్ర, సాజిర, బాదం, లవంగాలు, ఇలాచీలు,గసగసాలు, మిర్యాలు ..ఇలా ఒకటేంటి ఇంటిలోని వంటగదిలో ఉండే ఆహార పదార్థాల తయారికి ఉపయోగించే వన్నీ నకిలీవి తయారు చేస్తున్నారు. కారంలో కృతిమ రంగు, ఇటుకపొడి, రంపం పొట్టు, సపోట విత్తనాలు, బట్టల సోడాతో చెక్కెర, కుళ్ళిన అరటిపండ్ల గుజ్జు, అలుగడ్డలు వేసి అల్లం పేస్ట్ వంటివి కలుపుతున్నారు. అలాగే వంటల్లో వాడే నూనెల్లో చనిపోయిన పందులు, పశువులు, ఇతర జంతువుల కళేబరాల నుంచి నూనెలను తయారు చేస్తున్నారు. అలాగే చిన్న పిల్లలు తాగే పాలు సైతం కృత్రిమంగా తయారు చేస్తున్నారు. యూరియా, సర్ప్ తదితర మిశ్రమాలను కొద్దిశాతం పాలలో కలిసి విక్రయిస్తున్నారు. ఇలా నగర శివారు ప్రాంతాలను అడ్డాలుగా చేసుకుని కల్తీ సరుకులను యథేచ్ఛగా తయారు చేసి మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నారు. ముఖ్యంగా పాతబస్తీ, కాటేదాన్, శంషాబాద్, జల్‌పల్లి, పటాన్‌చెర్వు, బాలాపూర్, పహాడీ షరీఫ్, మీర్‌పేట్, రాజేంద్రనగర్, జీడిమెట్ల తదితర ప్రాంతాల్లో గోదాములను ఏర్పాటు చేసుకుని ఈదందాలకు పాల్పడుతున్నారు.

మరిగించిన నూనెతోనూ ముప్పే..

నగరంలో ఏవీధిలో చూసినా హోటళ్లు, బేకరీలు, ఫాస్ట్ ఫుడ్,టిఫిన్ సెంటర్లకు కొదవలేదు. తీరిక లేని సమయాల్లో వారాంతాల్లో చాలామంది ఆహార ప్రియులు వీటిని లొట్టలేసుకుని మరీ తింటున్నారు. వంటనూనెలను నాలుగైదు సార్లు వాడటం, శుభ్రత పాటించకపోవడం, నకిలీ నూనెలు వాడటం వంటివి చేస్తున్నారు. దీంతో అక్కడ తిన్న వినియోగదారులు ఆసుపత్రుల పాలవుతున్నారు. నూనెను ఎక్కువసార్లు మరింగించడం వల్ల అందులోని టోటల్ కాంపౌండ్స్ (టిపిసి)ప్రీరాడికల్స్‌గా మారుతాయని వైద్యులు తెలుపుతున్నారు. సాధారణంగా వంటనూనెలో పోలార్ కాపౌండ్స్ 25శాతానికి మించేతే దాన్ని మార్చాలని ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధనలు చెబుతున్నాయన్నారు. కానీ దాదాపు అన్ని హోటళ్లలో మోతాదుకు మించి హానికరమైన ఫుడ్‌కలర్స్, టేస్టింగ్ సాల్ట్, సోయా సాస్‌లను వినియోగిస్తున్నారు. దీంతో కల్తీ ఆహారం తీసుకోవడం వల్ల రక్తనాళాలు గట్టిపడటం, ఆల్జీమర్స్, కాలేయ,గుండె సంబంధిత వ్యాధులు, హైపర్ టెన్షన్, కొవ్వుపెరగడం, స్థూలకాయం, ఉదరకోశ, అన్నవాహిక క్యాన్సర్ల బారిన పడే ప్రమాదం ఉందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు.

ఢిల్లీపై అహ్మదాబాద్ ఘనవిజయం

-ప్రైమ్ వాలీబాల్ లీగ్

ఢిల్లీ -అహ్మదాబాద్ జట్లమధ్యపోటీ దృశ్యం

హైదరాబాద్, అక్టోబర్ 4,ప్రభాతవార్త:

ప్రైమ్ వాలీబాల్ లీగ్ (పీవీఎల్) లో ఐదు సెట్ల థ్రిల్లర్స్ అభిమానులను అలరిస్తున్నాయి. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో శనివారం జరిగిన మరో ఉత్కంఠ పోరులో అహ్మదాబాద్ డిఫెండర్స్ 3-2 (1315, 1315, 1513, 158, 1816) సెట్ల తేడాతో ఢిల్లీ తూఫాన్స్‌పై అద్భుత విజయాన్ని నమోదు చేసింది. తొలి రెండు సెట్లు ఓడి ఓటమి అంచుల్లో నిలిచిన అహ్మదాబాద్ గొప్పగా పుంజుకొని తేడాతో ఢిల్లీని ఓడించింది. అద్భుత ప్రదర్శన చేసిన ఆ జట్టు ఆటగాడు అంగముత్తు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు. ఈ మ్యాచ్ రెండు తొలి రెండు సెట్లలో ఢిల్లీ తూఫాన్స్ పూర్తి ఆధిపత్యం చెలాయిస్తే.. ఆ తర్వాత అహ్మదాబాద్ అద్భుతంగా పుంజుకుని మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. ఆట ఆరంభంలో ఢిల్లీ కెప్టెన్, సెట్టర్ సక్లయిన్ తారిఖ్ తన మిడిల్ ఎటాకర్లను సమర్థవంతంగా ఉపయోగించుకున్నాడు. ఢిల్లీ ఆటగాడు జీసస్ చౌరియో పదునైన ఎటాక్స్‌తో అహ్మదాబాద్ డిఫెన్స్‌కు సవాల్ విసిరాడు. కార్లోస్ బెర్రియోస్ కొట్టిన సూపర్ సర్వ్ ఢిల్లీకి ఆధిక్యాన్ని అందించింది. చౌరియో, అనూ జేమ్స్ కూడా చెలరేగడంతో తొలి రెండు సెట్లను ఢిల్లీ సునాయాసంగా గెలుచుకుంది. అయితే, మూడో సెట్‌లో అహ్మదాబాద్ స్టార్ ఆటగాడు షోన్ టి జాన్ కోర్టులోకి అడుగుపెట్టడంతో మ్యాచ్ గతి మారింది. అతని రాకతో డిఫెండర్స్ ఆటలో కొత్త ఉత్సాహం వచ్చింది.క్లిష్టమైన దశలో షోన్ టి జాన్ పవర్ ఫుల్ స్పైక్‌తో సూపర్ పాయింట్‌ను సాధించి అహ్మదాబాద్‌ను తిరిగి రేసులోకి తెచ్చాడు. ఆతర్వాత అభినవ్‌ను కోర్టులోకి తీసుకురావడం కూడా జట్టుకు కలిసొచ్చింది. అతని రాకతో డిఫెన్స్ బలపడటంతో మ్యాచ్‌పై అహ్మదాబాద్ పట్టు సాధించింది. ఆలస్యంగా ఫామ్ అందుకున్న బత్తూర్ బత్సూరి కీలక పాయింట్లతో జట్టుకు అండగా నిలిచాడు. అభిన్ తన నిలకడైన బ్లాక్స్‌తో ఢిల్లీకి అడ్డుకట్ట వేయడంతో అహ్మదాబాద్ వరుసగా రెండు సెట్లు నెగ్గి స్కోరు సమం చేసింది. ఇక, చివరి సెట్ ఆద్యంతం నువ్వా నేనా అన్నట్లు సాగింది. అయితే, పట్టు వదలని అహ్మదాబాద్ 1816 తో సెట్‌ను మ్యాచ్‌ను కైవసం చేసుకుంది.

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

రాజారెడ్డిని పరామర్శిస్తున్న రామచందర్ రావు

అల్వాల్, అక్టోబరు 4 ప్రభాతవార్త:

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పేర్కొన్నారు. శనివారం అల్వాల్ సర్కిల్ మచ్చబొల్లారం డివిజన్‌కు చెందిన పార్టీ ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి కొంత కాలంగా అనారోగ్యంతో ఉన్నారు. రాజిరెడ్డి నివాసానికి వచ్చిన రాంచందర్ రావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పార్టీ పరంగా అండగా ఉంటానని ఆయనకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేతలు అజయ్ రెడ్డి, మాచర్ల శ్రీనివాస్, శ్రీనివాస్ వర్మ, మల్లిఖార్జున్ గౌడ్, గోపి, వినయ్, కరుణ శ్రీ, సుజాత, ఉష తదితరులు పాల్గొన్నారు.

పట్లోళ్ల ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా రాజేంద్రనగర్‌లో నిర్వహించిన జయంతి కార్యక్రమానికి నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జీ కార్తీక్ రెడ్డి హాజరై నివాళులర్పిస్తున్న దృశ్యం

వెల్దుర్తిలో ఘనంగా దుర్గాదేవి ఊరేగింపు

ఊరేగింపుగా నిమజ్జనానికి తరలివెళుతున్న దుర్గమ్మ

వెల్దుర్తి, అక్టోబరు 4, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన వెల్దుర్తి లోని శ్రీవేంకటేశ్వర దేవాలయంలో ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 11 రోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. శనివారం అమ్మ వారిని ఊరేగింపు నిర్వహించారు. భక్తులు డప్పుచప్పుళ్లతో దుర్గమ్మను ప్రధాన వీధులగుండా ఊరేగింపుతో నిమజ్జనానికి తరలించారు. అమ్మవారి నిమజ్జనోత్సవంలో భాగంగా గ్రామంలోని భక్తులు దుర్గాదేవి మాలలు ధరించిన భక్తులు ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని స్థానిక దేవతల చెరువుల్లో నిమజ్జనం చేశారు. అలాగే మండలంలోని కుక్కునూరు. చేరిలా గ్రామంలోని దుర్గాదేవి అమ్మవారిని ఘనంగా ఊరేగింపు నిర్వహించారు.

డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగానికి ఎంపికైన సాయికుమార్‌కు సన్మానం

సాయికుమార్‌ను సన్మానిస్తున్న కాలనీ అసోసియేషన్ సభ్యులు

గజ్వేల్, అక్టోబరు 4, ప్రభాతవార్త:
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని అయ్యప్పనగర్ కాలనీకి చెందిన తాటి మురళి, భాగ్యలక్ష్మిల కుమారుడు తాటి సాయికుమార్ ఒకేసారి మూడు ఉద్యోగాలకు అర్హత సాధించారు. గత ఏడాది నుండి ఇప్పటి వరకు గ్రూప్-4, గ్రూప్-3, గ్రూప్-2 పరీక్షల కోసం పట్టువిడవని విక్రమార్కుడిలా కఠోరదీక్షతో చదివి పరీక్షలురాసి మూడు ఉద్యోగాలకు అర్హత సాధించగా చివరకు ఇటీవల ప్రకటించిన గ్రూప్-2 పరీక్ష ఫలితాల్లో 14వ ర్యాంక్‌తో 418 మార్కులు సాధించి డిప్యూటీ తహసీల్దార్‌గా ఉద్యోగం ఎంచుకున్నారు. ఈ సందర్భంగా అయ్యప్పనగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు, న్యాయవాది గుండు కాళిప్రసాద్ శనివారం కార్యవర్గ సభ్యులతో కలిసి సాయికుమార్‌ను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోతె వీరారెడ్డి, ఉపాధ్యక్షులు జంగం రమేష్‌గౌడ్, బండ్ల స్వామి, కార్యవర్గ సభ్యులు ఒగ్గు మల్లేశం, అలివేలు నారాయణరెడ్డి, మాందాల తిరుపతిరెడ్డి, రంగు శ్రీనివాస్, రేకుల కృష్ణారెడ్డి, రంగు నర్సింలు, పంజాల నరేష్‌గౌడ్, కుమారస్వామి, ఏ.యాదగిరి, గురప్పగారి రాజులు, నీల నర్సింలు, సాయికుమార్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

బిజెపి అభ్యర్థుల గెలుపుకు కృషిచేయాలి

-బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్‌దాస్ రాధామల్లేష్‌గౌడ్

సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న వాల్‌దాస్ రాధామల్లేష్‌గౌడ్

నర్సాపూర్, అక్టోబరు 4, ప్రభాతవార్త:
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్ని స్థానాల్లో బిజెపి పార్టీ అభ్యర్థులే విజయం సాధించాలని బిజెపి పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం నర్సాపూర్ మండల పరిధిలో బిజెపి మండల అధ్యక్షుడు నీలినాగేష్ ఆధ్వర్యంలో స్థానికసంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి బిజెపి పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్‌దాస్ రాధామల్లేష్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ తరపున వార్డ్ మెంబర్ నుంచి జెడ్‌పిటిసి వరకు బిజెపి నాయకులు పోటీలో ఉండాలన్నారు. ప్రతి బిజెపి కార్యకర్త సైనికుడిలాగా పనిచేసి గెలుపును సాధించే వరకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి, ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాములు నాయక్, బిజెపి మండల అధ్యక్షుడు నీలి నాగేష్, జిల్లా పదాధికారులు మండల ప్రధాన కార్య దర్శులు, వివిధ మార్చాలా అధ్యక్షులు, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య తీర్చిన మాజీ కౌన్సిలర్

-సొంత నిధులతో బోర్ ఏర్పాటు

సొంతనిధులతో కొత్తగా బోరువేయించిన ఇశ్రత్ సిద్ధిఖా దావుద్

నర్సాపూర్, అక్టోబరు 4, ప్రభాతవార్త:
నర్సాపూర్ ఎన్జీవోస్ కాలనీలోగల నీటి సమస్యను తీర్చేందుకు మాజీ కౌన్సిలర్ తన సొంతడబ్బులతో బోర్‌వేయించడం జరిగింది ఈ మేరకు నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో కాలనీవాసులు గత కొన్ని రోజులుగా నీటి సమస్యతో అనేక ఇబ్బందులు పడ్డారు. ఈ నీటి సమస్యను తెలుసుకున్న 3వ వార్డు మాజీ కౌన్సిలర్ ఇశ్రత్ సిద్ధిఖా దావుద్ స్పందించి తన సొంతనిధులతో కొత్తగా బోరు వేయించారు. ఈ బోర్‌లో పుష్కలంగా నీరుపడింది. దీంతో ఈ కాలనీవాసులకు నీటి సమస్య తొలగిపోయింది. కాలనీప్రజల నీటి సమస్యలు తెలుసుకుని తీర్చినందులకు కాలనీవాసులు తమ హర్షం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా మాజీ కౌన్సిలర్ ఇష్రాత్ సిద్ధిఖా దావుద్‌ను వారు అభినందించారు. కార్యక్రమంలో మినీ కె.రవికుమార్, సిద్దు, ఆకుల నిఖిల్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో బోధకులకు ఆహ్వానం

గజ్వేల్, అక్టోబరు 4, ప్రభాతవార్త:
గజ్వేల్ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో పిజిటి సోషల్, టిజిటి సోషల్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్టులు బోధించడానికి మహిళా అభ్యర్థులుకావాలని, పిజిటి సోషల్ బోధించడానికి సంబంధించిన సబ్జెక్టులో పిజి, బిఈడి చేసి ఉండాలని, టిజిటి సోషల్ బోధించడానికి సంబంధిత సబ్జిక్టులో బిఈడి పూర్తిచేసి ఉండాలన్నారు. ఆసక్తిగల మహిళా అభ్యర్థులు ఈనెల 7వ తేదీన గజ్వేల్ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో (సయ్యద్ ఆశీమ్ కాలేజీ ప్రజ్ఞాపూర్)లో తమ దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు.

విద్యాప్రమాణాల మెరుగుదలకు కృషి చేయాలి

-జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ

పాఠశాలలను సందర్శించిన అనంతరం మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ తదితరులు

వెల్దుర్తి, అక్టోబరు 4, ప్రభాతవార్త:
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచడానికి మరింతగా కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఉపాధ్యాయులకు జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ సూచించారు. శనివారం మండలంలోని చర్లపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల. సెంచరీపల్లి తాండ ప్రాథమిక పాఠశాలలో ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాలల్లో నిర్వహణ. మధ్యాహ్న భోజనం. పాఠశాల పరిశుభ్రతలను. మూత్రశాలల నిర్వహణ తదితర అంశాలను ఆయన పరిశీలించారు అనంతరం విద్యార్థులను తెలుగు, ఇంగ్లీష్ చదివించి సంతృప్తి వ్యక్తంచేశారు. వారితో లెక్కలు చేయించారు. విద్యార్థులు ప్రగతి పెంచడానికి మరింత కృషి చేయవలసిందిగా విద్యార్థులను మంచి విద్యాబోధన అందించి ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉంటుందని ఆయన అన్నారు. అనంతరం మండల కేంద్రమైన వెల్దుర్తి లోని ఎమ్మార్సీ భవన్లో పాఠశాలల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలను పెంచడానికి ఉపాధ్యాయులు మరింత కృషి చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సీతారాం. ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ గజ్వేల్‌కు రాక

మాట్లాడుతున్న తుమ్మ శ్రీనివాస్

గజ్వేల్, అక్టోబరు 4, ప్రభాతవార్త:
ఈనెల 5వ తేదీ ఆదివారం మధ్యాహ్నం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గజ్వేల్‌కు రానున్నట్లు మాల మహానాడు జాతీయ నాయకుడు తుమ్మ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు, దళితరత్న అవార్డు గ్రహీత పొన్నాల కుమార్, దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరిలు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ జగదేవ్‌పూర్ మండలం పీర్లపల్లి గ్రామానికి చెందిన దేవి మహిపాల్‌పై జరిగిన దాడి విషయంలో పూర్వపరాలు తెలుసుకోవడానికి గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి వస్తున్నట్లు తెలిపారు.

కురుమలు అన్ని రంగాల్లో ముందుండాలి

-సిద్దిపేటలో కురుమల అలయ్-బలయ్
-జిహెచ్ఎంసి కార్పొరేటర్ పుష్ప నగేష్

కురుమల అలయ్-బలయ్ కార్యక్రమంలో మాట్లాడుతున్న పుష్పనగేష్

సిద్దిపేట రూరల్, అక్టోబరు 4, ప్రభాతవార్త:
కురుమ కులస్థులు అన్నిరంగాల్లో రాణించి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించి సత్తా చాటాలని జిహెచ్ఎంసి కార్పొరేటర్, కురుమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగడ్డ పుష్ప నగేష్ కురుమ అన్నారు. జిల్లా కేంద్రంలోని పటేల్ గార్డెన్‌లో శనివారం కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కురుమల అలాయ్-బాలాయ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా జనాభా ప్రాతిపదికన 18 శాతం ఉన్న కురుమలు విద్య, వైద్యం, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నారని మన వాటా మనకు వచ్చేంత వరకు పోరాటం నిర్వహిస్తామన్నారు. జిల్లా అధ్యక్షులు కోర ఎల్లయ్య మాట్లాడుతూ కురుమలు వార్డు మెంబర్ నుంచి సర్పంచ్, ఎంపిటిసి,జడ్పిటిసి, ఎంపిపిలుగా బరిలో నిలిచి గెలుపొందాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిందం రాజమల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పుల్ల బీరయ్య, ప్రధాన కార్యదర్శి అందె నానిబాబు, మీస సత్యనారాయణ, శేవల్ల రాజయ్య, అందె అశోక్, సిగిరి కొమురయ్య, కందూరి ఐలయ్య, మేక మల్లేశం, సంగెపు అనిల్, బింగి స్వామి, కోటగిరి ప్రభాకర్, బైతి నారాయణ,ఎర్రోళ్ల రమేష్, బండారి నర్సయ్య, శెట్టి కొమురయ్య, దుంపటి దేవరాజ్, అతిన మధు పాల్గొన్నారు.

నర్సాపూర్ పురవీధుల్లో ఘనంగా దుర్గామాత ఊరేగింపు

నర్సాపూర్, అక్టోబరు 4, ప్రభాతవార్త:
నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలో హిందూ వాహిని ఆధ్వర్యంలో ధర్మశాల లోని వీరభద్రస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను 11రోజులపాటు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈమేరకు శనివారం దుర్గా మాతకు ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారిని అలంకరించిన రథంలో ప్రతిష్ఠించి హిందూవాహిని నాయకులు, కార్యకర్తలు భక్తులు డప్పు చప్పుళ్లతో, మేళతాళాలతో దుర్గాదేవిని నర్సాపూర్ పట్టణ ప్రధాన వీధులగుండా ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారి నిమజ్జనోత్సవంలో భాగంగా గ్రామంలోని భక్తులు, దుర్గాదేవి మాలలు ధరించిన భక్తులు, ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దుర్గామాతను స్థానిక రాయరావుచెరువులో నిమజ్జనం చేశారు. ఈకార్యక్రమంలో హిందూవాహిని నాయకులు కార్యకర్తలు. పట్టణ ప్రముఖులు. వివిద పార్టీల రాజకీయ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జూపార్కులో 71 వ వరల్డ్ వైల్డ్ లైఫ్ వారోత్సవాలు

చార్మినార్,అక్టోబరు 4 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కులో 71వ వరల్డ్ వైల్డ్‌లైఫ్ వారోత్సవాలు జరుగుతున్నాయి. వరల్డ్ వైల్డ్ లైఫ్ వారోత్సవాలలో భాగంగా శనివారం జూపార్కులో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. తెలంగాణ జూ పార్క్స్ డైరెక్టర్ డాక్టర్.సునీల్ ఎస్‌హీరా మత్ జూపార్కులో మొక్కలు నాటారు. కార్యక్రమంలో జూపార్కు క్యూరేటర్ జె.వసంత,డిప్యూటీ డైరెక్టర్ వెటర్నరీ డాక్టర్ ఎంఎ హకీమ్, జూపార్కు డిప్యూటీ క్యూరేటర్ ఎం.బర్నోబా, అసిస్టెంట్ క్యూరేటర్లు నాజియా తబాసుం, బి.లక్ష్మణ్, డిప్యూటీ ఆర్ఓ మాధవిలత పాల్గొన్నారు.

'మనోవిహారి' కవితాసంపుటి ఆవిష్కరణ

చిక్కడపల్లి, అక్టోబరు 4 ప్రభాతవార్త: కిన్నెర ఆర్ట్ థియేటర్స్, శ్రీత్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ అనువాద రచయిత కస్తూరి రాజశేఖర్ రచించిన 'మనోవిహారి' కవితాసంపుటి ఆవిష్కరణ సభ శనివారం రాత్రి చిక్కడపల్లి శ్రీత్యాగరాయ గానసభలోని హనుమంతరావు కళావేదికలో జరిగింది. ఆంధ్రాబ్యాంక్ పూర్వ జనరల్ మేనేజర్ వారణాశి వెంకట కృష్ణ మూర్తి అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్యఅతిథిగా ఎస్‌బిహెచ్ పూర్వ చీఫ్ జనరల్ మేనేజర్ పసుపులేటి దినకరరావు హాజరై ప్రసంగించారు. ఈ గ్రంథాన్ని కేంద్రసాహిత్య అకాడమి బాలసాహిత్య పురస్కారగ్రహీత డాక్టర్ పత్తిపాక మోహన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి, ఎస్‌బిహెచ్ పూర్వ డిజిఎం కస్తూరి నాగేశ్వరరావు, నిర్వాహక సంస్థ స్థాపక కార్యదర్శి మద్ధాళి రఘురామ్ పాల్గొన్నారు.

కనులపండువగా అమ్మవారి ఊరేగింపు మహోత్సవం

చిక్కడపల్లి, అక్టోబరు 4 ప్రభాతవార్త: చిక్కడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి వీధిలో నేతాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం అమ్మవారి ఉరేగింపు మహోత్సవం నేత్ర పర్వంగా సాగింది. ఈసందర్భంగా వేదపండితులను సత్కరించే కార్యక్రమం జరిగింది. అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ పలుస బాల్‌రాజ్‌గౌడ్, అధ్యక్షుడు కందూరి కృష్ణ, శివకృష్ణ, చంద్రమోహన్‌గౌడ్, రాపర్తి రాజగోపాల్, తమ్మన కృష్ణమూర్తి, మోటె కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాలు కళ్యాణ ఆనందపీఠాధ్యక్షుడు 'ఆత్మబంధు' ఆచార్య డాక్టర్ పులిగడ్డ హనుమంతరాయశర్మ పర్యవేక్షణలో వారి శిష్య బృందం సభ్యులు నాగరాజుశర్మ, సాయినాథశర్మ, గణేష్‌శర్మలను సత్కరించారు. ఈకార్యక్రమంలో ఆలయం కమిటీ సభ్యులు నర్సింగరావు, లక్ష్మణ్ రావు, రాయబారపు శ్రీనివాస్, ఉదయ్‌కుమార్‌గుప్త పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

సంజీవరెడ్డి నగర్, అక్టోబరు 4, ప్రభాతవార్త:
ఎస్.ఆర్.నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఎస్.ఆర్.నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇఎస్ఐ ఆసుపత్రిసమీపంలో గుర్తుతెలియని వృద్ధుడిమృతదేహం లభ్యమైం దని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. వృద్ధుడు చామనఛాయ కలరు, వయసు 60నుంచి 70 సంవత్సరాలు ఉండవచ్చని, ఇఎస్ఐ,ఎర్రగడ్డ పరిసర ప్రాంతాల్లో బిక్షాటన చేసుకుంటూ ఫుట్‌పాత్‌పై నివసిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. మృతిడికి సంబంధించిన వారు ఎవరైనా ఉంటే ఎస్.ఆర్.నగర్ పోలీస్‌లను సంప్రదించాలన్నారు.

మంత్రి శ్రీధర్ బాబును కలిసిన మైనంపల్లి

అడ్డగుట్ట,అక్టోబర్ 4 ప్రభాతవార్త:
దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావ్, బోయిన్‌పల్లి మార్కెట్ చైర్మన్ ఆర్.ఆనంద్ బాబుగౌడ్‌లు శనివారం ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును మర్యాద పూర్వ కంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

దేశంలో బాల్య వివాహాలు గణనీయంగా తగ్గాయి

: అశ్రిత డైరెక్టర్ నాగరాజ

చార్మినార్,అక్టోబరు 4 ప్రభాతవార్త :
భారతదేశంలో బాల్య వివాహాలు గణనీయంగా తగ్గాయని అశ్రిత సంస్థ డైరెక్టర్ నాగరాజ తెలిపారు. మన దేశంలో బాలికల బాల్య వివాహాలు 69 శాతం, అబ్బాయిల బాల్య వివాహాలు 72శాతం తగ్గాయని టిప్పింగ్ పాయింట్ టు జీరో, ఎవిడెన్స్ టువార్డ్స్ ఏ చైల్డ్ మారేజ్ ఫ్రీ ఇండియా నివేదికను జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ విడుదలచేసిందని నాగరాజ తెలియజేశారు. హైదరాబాద్‌లోని ఆశ్రిత, ఎన్‌జిఓ జెఆర్‌సి భాగ్యస్వామి కమ్యూనిటీ వర్కర్ల తో కలిసి బాలికల రక్షణకోసం పనిచేస్తున్నదని ఆయన తెలిపారు. ఈ ఎన్‌జిఓ సంస్థ గత మూడు సంవత్సరాలలో ఎన్నో బాల్య వివాహాలను ఆపిందని ఆయన తెలియజేశారు. హైదరాబాద్ జిల్లాలో అధికారులతో సమజాలంతో కలిసి బాల్య వివాహాలను నిర్మూలించటానికి ముందుండి కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. భారత దేశం 2030 నాటికి బాల్య వివాహాల రహిత దేశంగా మారుతుందని జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ జాతీయ కన్వీనర్ రవికాంత్ తెలియజేశారు. సమావేశంలో పలువురు పాల్గొన్నారు.

అర్బన్ పార్క్‌లో నేచర్ ట్రయల్ ట్రిక్

అర్బన్ పార్క్‌లో నేచర్ ట్రయల్ ట్రిక్ కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీరులు, అటవీశాఖ అధికారులు

నర్సాపూర్, అక్టోబరు 4, ప్రభాతవార్త:
నర్సాపూర్ అటవీ ప్రాంతంలోని నర్సాపూర్ హైదరాబాద్ జాతీయ ప్రధాన రోడ్డులో గల అర్బన్ పార్కులో శనివారం డబ్ల్యుడబ్ల్యుఎఫ్ ఇండియా హైదరాబాద్ ఆధ్వర్యంలో నేచర్ ట్రయల్ ట్రేక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమం చిత్ర అగ్రికల్చర్ సైంటిస్ట్ ఎస్ఎం అక్బర్ షరీఫ్(ఎస్ఇఓ) సమన్వయం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా ట్రిక్ సమయంలో వాలంటీర్లు కొత్త జాతుల సీతాకోకచిలుకల, పురుగుల, తుమ్మెదల వంటి ఇతర జంతువుల ఫోటోలను తీసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతితో సన్నిహితంగా మమేకమవుతూ హైదరాబాద్ నగరానికి అతి సమీపంలోనే ఉన్న ఈ ఘనమైన నర్సాపూర్ అరణ్యాన్ని అన్వేషించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో చిత్ర అగ్రికల్చర్ సైంటిస్ట్ ఎస్ ఎం అక్బర్ షరీఫ్ తో పాటు ఫారెస్ట్ రేంజ్ అధికారి అరవింద్, ఫారెస్ట్ సెక్షన్ అధికారి సాయిరాం, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గోపాలిరెడ్డి, వాలంటీర్లు, అర్బన్ పార్క్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

6న సేవా కార్యక్రమాలు చేపట్టాలి : ఎమ్మెల్యే తలసాని

కంటోన్మెంట్, అక్టోబరు 4, ప్రభాతవార్త:
తన పుట్టినరోజు వేడుకలు హంగు ఆర్భాటాలు లేకుండా నిరాడంబరంగా జరుపుకోవాలని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ సూచించారు. శనివారం వెస్ట్‌మారేడ్‌పల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దసరా శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చినవారికి పేరుపేరున శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల 6వ తేదీన తన పుట్టినరోజు వేడుకలను ఆయా డివిజన్లలో పేదలకు అన్నదానం, ప్రభుత్వ ఆసుపత్రులు, వృద్ధుల అనాథాశ్రమాల్లో పండ్ల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కె.హేమలత, మాజీ కార్పొరేటర్లు శేషుకుమారి, అత్తిల్లి మల్లికార్జున్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్, అత్తిలి శ్రీనివాస్‌గౌడ్, కొలనుబాలిరెడ్డి, తలసాని స్కైలాబ్ యాదవ్, శ్రీహరి, లక్ష్మిపతి తదితరులు పాల్గొన్నారు.

బోయిన్‌పల్లి మార్కెట్‌లో అవినీతి అక్రమాలకు తావులేదు : ఆనంద్ బాబు

కంటోన్మెంట్, అక్టోబరు 4, ప్రభాతవార్త:
బోయిన్‌పల్లి మార్కెట్‌లో ఎలాంటి అవినీతి అక్రమాలకు అస్కారం లేకుండా మార్కెట్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మార్కెట్ యార్డు చైర్మన్ ఆర్.ఆనంద్‌బాబు, కార్యదర్శి వెంకన్నలు తెలిపారు. శనివారం మార్కెట్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ గుమ్మడికాయల విక్రయాలలో అవకతవకలు జరిగాయని కొందరు ఆరోపణలు చేయడం సరైందికాదన్నారు. రైతులకు, మార్కెట్ సిబ్బందికి ఉన్న సత్‌సంబంధాలతో కొందరు ఓర్వలేక ఆరోపణలు చేయడం సరైందికాదన్నారు. కూరగాయలను ఎవరి దుకాణాలముందు వారే విక్రయించుకోవాలని సూచించారు. రోడ్లపై, ఫుట్‌పాత్‌లపై కూరగాయలు విక్రయించ కూడదన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ డి.బి.దేవేందర్, సికింద్రాబాద్ వెజ్‌టబుల్ కమిషన్ ఏజెన్స్ అసోసియేషన్ అధ్యక్షులు సోమ దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు అమృత మంజరి-2 పుస్తకావిష్కరణ

సైఫాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:
మనుజ్యోతి ఆశ్రమం ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీ ఆదివారం సాయంత్రం ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్యభవన్‌లో 'అమృత మంజరి భాగం-2', హిందీభాషలో 'అమృత మందిర్' పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలాచారి, నిజాం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎ.వి.రాజశేఖర్, రిటైర్డ్ ఐపిఎస్ అధికారి శ్రీరామ్‌తివారి తదితరులు పాల్గొంటారని శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిర్వహకులు శ్రీను, నాగరాజు చెప్పారు.

పాలస్తీనా సంఘీభావ కమిటీ ఆధ్వర్యంలో ప్రదర్శన

సైఫాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:
పాలస్తీనాపై ఇజ్రయిల్ దాడికి నిరసన వ్యక్తంచేస్తూ, పాలస్తీనాకు సంఘీభావం వ్యక్తంచేస్తూ ఈనెల 7న వామపక్షపార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నగరంలో సంఘీభావప్రదర్శన నిర్వహిస్తున్నామని పాలస్తీనా సంఘీభావకమిటి తెలిపింది. ఈమేరకు శనివారం సత్యనారాయణ రెడ్డి భవన్‌లో జరిగిన కమిటీ ప్రతినిధుల సమావేశంలో ప్రతినిధులు స్టాలిన్, మహేం దర్, హన్మేష్, ఝాన్సీ, తేజ, తుడుం అనిల్‌కుమార్, వి.సంధ్య, ఛాయాదేవి తదితరులు వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించి మాట్లాడారు. 7న బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్యవిజ్ఞానకేంద్రం నుంచి ఇందిరాపార్కు వరకు ప్రదర్శన కొనసాగుతుందన్నారు. ఈప్రదర్శనలో ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఎమ్మెల్యే తలసానికి శుభాకాంక్షలు తెలిపిన శేషుకుమారి

సంజీవరెడ్డినగర్,అక్టోబర్ 4 ప్రభాతవార్త: విజయదశమి సందర్భంగా మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను అమీర్‌పేట మాజీకార్పొరేటర్ నామన శేషుకుమారి మర్యాదపూర్వకంగా విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడి కూతురు నర్సింహ, మహిళానాయకురాలు బాస లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రారెడ్డి ఆశయ సాధన కోసం అహర్నిషలు పాటు పడుతాం : కార్తిక్‌రెడ్డి

నార్సింగి, అక్టోబరు 4, ప్రభాతవార్త: నిరంతరం నిరుపేదల సమస్యల పరిష్కారం కోసం పరితపించిన ప్రజానాయకుడు ఇంద్రారెడ్డి ఆశయ సాధనకు అహర్నిశలు పాటుపడుతామని బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పి.కార్తిక్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం నార్సింగి మున్సిపాలిటీ బిఆర్ఎస్ అధ్యక్షులు వి

బోరంచ నల్లపోచమ్మను దర్శించుకున్న భక్తులు

-అమ్మవారికి ఒడిబియ్యం, కుంకుమార్చన పూజలు

బోరంచ నల్లపోచమ్మను దర్శించుకుంటున్న భక్తులు

మనూర్/న్యాల్‌కల్, అక్టోబరు 4, ప్రభాతవార్త: మనూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామంలో కొలువుండి భక్తులచే నిత్యపూజలందుకుంటున్న శ్రీనల్లపోచమ్మ ఆలయాన్ని శనివారం న్యాల్‌కల్ మండల కేంద్రమైన న్యాల్‌కల్‌కు చెందిన గార్లపల్లి అశ్కుమార్, సంగీత, అమన్‌కుమార్, రమ్యశ్రీ, హైద్రాబాద్‌కు చెందిన బిరేదార్ శశికళ, ప్రియ, త్రిశలలు దర్శించుకున్నారు. ఆలయంలో ఆలయ అర్చకులు సిద్ధు స్వామి వేద మంత్రాలు వల్లిస్తుండగా భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం నింపి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు భక్తులకు శాలువాలతో సత్కరించి, ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టు చైర్మన్ మల్లయ్య, ఆలయసిబ్బంది శేఖర్, భక్తులు రాజశేఖర్‌రెడ్డి, మల్లేశ్ పాల్గొన్నారు.

సిడిసి చైర్మన్‌ను సన్మానించిన సెట్విన్ చైర్మన్

సిడిసి చైర్మన్ మోబిన్, డైరెక్టర్‌లను సన్మానిస్తున్న గిరిధర్‌రెడ్డి

జహీరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త: జహీరాబాద్ గోదావరి ఆగ్రో ప్రయివేట్ లిమిటెడ్ షుగర్ కంపెనీ సిడిసి చైర్మన్‌గా మండల కేంద్రమైన మొగుడంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మహ్మద్ అబ్దుల్‌ముబీన్, డైరెక్టర్లుగా మల్లారెడ్డి, చందర్‌నాయక్, వెంకటేష్‌గోయల్, రవీంద్రరెడ్డిలను నియమిస్తూ రాష్ట్ర షుగర్‌కేన్ కమిషనర్ ఉత్తర్వులు జారీచేసారు. సిడిసి చైర్మన్, డైరెక్టర్లుగా నియమితులైన వారు శనివారం పట్టణంలోని ఆదర్శనగర్‌లోని అతిథిగృహంలో రాష్ట్ర సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్‌రెడ్డిలు ఘనంగా సన్మానించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తుల్జాపూర్‌కు న్యాల్‌కల్ భక్తుల పాదయాత్ర

తుల్జాపూర్‌కు పాదయాత్రగా పయనమవుతున్న న్యాల్‌కల్ భక్తులు

న్యాల్‌కల్, అక్టోబరు 4, ప్రభాతవార: మహారాష్ట్రలోని తుల్జాపూర్‌లో కొలువున్న శ్రీతుల్జాభవానీమాతను దర్శించుకునేందుకు మండల కేంద్రమైన న్యాల్‌కల్ నుంచి వందమందికి పైగా భక్తులు పాదయాత్రగా పయనమయ్యారు. దసరాపర్వదినం వరకు భక్తులకు దర్శనమిచ్చిన తుల్జాభవానీమాత దసరా మరుసటిరోజు నుంచి నిద్రకు ఉపక్రమిస్తుంది. దసరా తరువాత వచ్చే పౌర్ణమి రోజును అమ్మవారు మేల్కొని తిరిగి భక్తులకు దర్శనం ఇస్తూ ఉంటుంది. ఆయా గ్రామాల నుంచి భక్తులు పౌర్ణమి వరకు తుల్జాభవానీమాత ఆలయానికి పాదయాత్రగా చేరుకుని పౌర్ణమి రోజు జరిగే ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటారు.

ఉత్తమ మహిళా యాంకర్‌కు సన్మానం

చంద్రిక యుగంధర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

గుమ్మడిదల, అక్టోబరు 4, ప్రభాతవార్త: గుమ్మడిదలమున్సిపాలిటీ కేంద్రానికి చెందిన చంద్రికయుగంధర్ ప్రముఖ టివి ఛానల్‌లో న్యూస్ రీడర్ (యాంకర్)గా విశిష్టమైన సేవలు అందించి, హైదరాబాద్‌లోని త్యాగరాయ జ్ఞానసభలో నిర్వహించిన కార్యక్రమంలో అక్కినేని విశిష్ట ప్రతిభా పురస్కారం అందుకున్నారు. ఈసందర్భంగా గుమ్మడిదల మండలం మున్సిపాలిటీకి చెందిన మైత్రి ఫౌండేషన్ వారు ఆమెను ఘనంగా సన్మానించారు. ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ శాలువా కప్పి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకొని గుమ్మడిదల పేరు మరింత ప్రతిష్ఠ పెంచాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నవీన్‌సాగర్, మణికంఠ, ఉదయ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

జడ్పిటిసి టికెట్ కేటాయించండి

-మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ వినతిచేసిన ఇమ్మయ్య

చౌటకూరు, అక్టోబరు 4, ప్రభాతవార్త: చౌటకూరుమండల జడ్పిటిసిస్థానం ఎస్సి మహిళకు రిజర్వు అయినందున బిఆర్ఎస్‌పార్టీకి సేవచేస్తూ వస్తున్న తన సతీమణి కాశపాగ దీనకుమారికి జడ్పిటిసి టికెట్ కోసం జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య తన వంతు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్‌కు సన్నిహితంగా ఉండే ఇమ్మయ్య ఈమారు జడ్పిటిసి టికెట్‌ను కేటాయిస్తే సునాయాసంగా జడ్పిటిసి పదవిని బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని వివరిస్తున్నట్లు తెలుస్తోంది. కుల సంఘాల నాయకులు తన సతీమణికి మద్దతు పలికేందుకు సిద్ధంగా ఉన్నారని, మండలపార్టీ నాయకులు, కార్యకర్తలుసైతం తమ కుటుంబానికి సై అంటున్నారని, అందుకు జడ్పిటిసి టికెట్ కేటాయించేలా చూడాలని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ దృష్టికి తీసుకుపోయినట్లు ప్రచారం సాగుతోంది.

దరఖాస్తుల ఆహ్వానం

చిన్నకోడూరు, అక్టోబరు 4, ప్రభాతవార్త: మండలపరిధిలోని ఇబ్రహింనగర్ తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఖాళీగా ఉన్న టిజిటి హిందీ భాషోపాధ్యాయ పోస్టు భర్తీ చేయడానికి అర్హుల నుంచి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ పి.సతీష్‌కుమార్ తెలిపారు. టెట్ అర్హతతో హిందీ పండిట్ అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తి ఉన్న హిందీ భాషోపాధ్యాయులు తమ బయోడేటాతో ఈనెల 7న ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్‌ను సంప్రతించాలన్నారు. పూర్తి వివరాలకు 8096260062 నంబర్‌కు కాల్ చేయాలన్నారు.

గుమ్మడిదల మండలం బిఆర్ఎస్ కైవసం

-గెలుపు గుర్రాలకే టికెట్లు

-గుమ్మడిదల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి

-రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి

గుమ్మడిదల, అక్టోబరు 4, ప్రభాతవార్త: గుమ్మడిదల మండలంలోని ప్రతి గ్రామానికి వచ్చిన రిజర్వేషన్లకు అనుగుణంగా పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవడమే తమ లక్ష్యమని బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం సిజిఆర్ ట్రస్టు కార్యాలయంలో రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీబలం మరింతగా పెరగాలని, ప్రతి కార్యకర్త గెలుపు లక్ష్యంగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. రిజర్వేషన్ల ప్రకారం ఎంపికైన అభ్యర్థి గెలుపు సాధించేందుకు సమష్టిగా కృషి చేస్తామని, గ్రామ స్థాయి నుండి పార్టీ శక్తిని మరింత బలపరుస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా పార్టీలో చురుకుగా పనిచేస్తూ పార్టీ విధివిధానాలకు కట్టుబడిన అభ్యర్థిని ఎంపిక చేసి గ్రామ నాయకులు పార్టీ కార్యకర్తల అభిప్రాయాన్ని దృష్టిలో ఉంచుకొని త్వరలో మాజీ మంత్రి, కెటిఆర్, హరీష్‌రావు, సూచన మేరకు అభ్యర్థిని ప్రకటిస్తామని తెలిపారు. ఆశావహులు ఎవరు కూడా నిరుత్సాహ పడకుండా కలిసికట్టుగా అభ్యర్థిగెలుపుకు పనిచేయాలని చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు.

ఎంపిటిసి అభ్యర్థుల ఎంపికకు అడహాక్ కమిటీ సమావేశం

సమావేశంలో పాల్గొన్న మండల హాడ్‌హాక్ కమిటీ బాధ్యులు

జహీరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే ఎంపిటిసి అభ్యర్థుల ఎంపికకు శనివారం కాంగ్రెస్ మండల అడహాక్ కమిటీ మండల పరిధిలోని శేఖాపూర్‌లో సమావేశం అయింది. శేఖాపూర్ ఎంపిటిసి స్థానం నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న ముగ్గురు అభ్యర్థుల పేర్లను సేకరించి పార్టీ అధిష్ఠానం దృష్టికి పంపనున్నట్లు మండల అడహాక్ కమిటీ అధ్యక్షులు హుగ్గెల్లి ఎంజి రాములుయాదవ్ పేర్కొన్నారు. మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కొనసాగిన కార్యక్రమంలో మండల అడహాక్ కమిటీ సభ్యులు, మాజీ జడ్పిటిసి సభ్యులు నాగిశెట్టిరాథోడ్, మాజీ సొసైటీచైర్మన్ వెంకట్‌రెడ్డి, శేఖపూర్ జనార్థన్, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, ఎండి ఏస్ముద్దీన్, రవి వైహన్, హోతి(బి) వంశీ, శేఖాపూర్‌గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు చెస్మోద్దిన్, మాజీ ఎంపిటిసి సభ్యులు నారాయణగౌడ్, షాబుద్దీన్, గైబు, ఆరిఫుద్దీన్, షేక్ అలి, జమీరద్దీన్ పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలపై కాంగ్రెస్ నేతలతో మాజీ మంత్రి సమావేశం

స్థానికసంస్థల ఎన్నికలపై సమావేశం అయిన మాజీమంత్రి చంద్రశేఖర్

న్యాల్‌కల్, అక్టోబరు 4, ప్రభాతవార్త: రానున్న స్థానికసంస్థల ఎన్నికలపై శనివారం మండలకాంగ్రెస్ నాయకులతో మాజీమంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్ మండలపరిధిలోని ముంగి గ్రామశివారులోని ఎఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో సమావేశం అయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో (ఎంపిటిసి, జడ్పిటిసి) పోటీచేసేందుకు ఉత్సాహం చూపిస్తున్నవారి పేర్లను పార్టీ జిల్లా అధిష్ఠానానికి పంపడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, సొసైటీచైర్మన్ సిద్దలింగయ్యస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండంగారి తిరుపతిరెడ్డి, మాజీ జడ్పిటిసిసభ్యులు బ్యాత చంద్రప్ప, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిరణ్‌గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజేష్, నాయకులు రత్నం, మక్సూద్ తదితరులు పాల్గొన్నారు.

పత్తాలు ఆడితే పరేషాన్ తప్పదు

-హెచ్చరించిన సిఐ వెంకట్‌రెడ్డి

సిర్గాపూర్, అక్టోబరు 4, ప్రభాతవార్త: దీపావళి పండగను అడ్డంపెట్టుకుని పేకాట (పత్తాలు) ఆడితే పరేషాన్ కాక తప్పదని సిఐ వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. మండలపరిధిలో ఎక్కడైనా గుట్టు చప్పుడు కాకుండా జూదం ఆడుతున్నట్లయితే, పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చినవారి పేర్లను గోప్యంగా ఉంచుతామని సిఐ పేర్కొన్నారు. పేకాటతో ఒరిగేది శూన్యమని, సమయం, డబ్బులు వృథా కావడం తథ్యమని, కుటుంబాలు రోడ్డుపాలు కాకతప్పదన్నారు. జూదం ఆడి అప్పుల ఊబిలోకి కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడితే, కుటుంబాల జీవన పరిస్థితి ఆగమ్యగోచరంగా మారుతుందన్న నిజాన్ని జూదరులు గుర్తించి పేకాటకు దూరంగా ఉండాలన్నారు.

జిల్లాలో మద్యం దుకాణాలకు మొదటి దరఖాస్తు స్వీకరణ

మద్యం దుకాణానానికి దరఖాస్తు స్వీకరిస్తున్న ఎక్సైజ్ అధికారులు

సిద్దిపేట రూరల్, అక్టోబరు 4, ప్రభాతవార్త: జిల్లాలోని 93 మద్యం దుకాణాలలో ఎస్‌డిపి04 గెజిట్ సీరియల్ నెంబర్‌కు శనివారం మొదటి దరఖాస్తును స్వీకరించినట్లు సిద్దిపేట ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఆకుల శ్రీనివాస్ తెలిపారు. గతంలో లైసెన్స్‌దారుడైన ఎం.కరుణాకర్‌రెడ్డి జిల్లాలో మొదటి దరఖాస్తును అందజేసినట్లు తెలిపారు.

రాబోవు కాలం బడుగులు, బహుజనులదే

-రాష్ట్రంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఐక్యత అవసరం

-జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి

కల్వకుంట్ల కవితకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కొట్టాల యాదగిరి

గజ్వేల్ టౌన్, అక్టోబరు 4, ప్రభాతవార్త: రాబోవు కాలమంతా బడుగులు, బహుజనులదే రాజ్యమని, అలాగే రాష్ట్రంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఐక్యత ఎంతో అవసరమని రాష్ట్ర జాగృతి ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరిముదిరాజ్ పేర్కొన్నారు. జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియామకంపొందిన అనంతరం కల్వకుంట్ల కవితను కలిసి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 60 శాతం ఉన్న బిసిల్లో ఐక్యత లోపించిన కారణంగానే రాజ్యాధికారానికి దూరం అవుతుండగా, వారిని చైతన్యచేస్తూ సంఘటిత పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా స్థానికసంస్థల ఎన్నికల్లో బిసిలు సత్తాచాటాలని, ఇందుకు జాగృతి సంపూర్ణసహకారం అందిస్తుందని తెలిపారు. కాగా తమకు న్యాయ స్థానాలపై పూర్తి నమ్మకం ఉందని స్పష్టంచేస్తూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి జాగృతిని పటిష్టం చేసి సత్తాచాటుతామని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలపక్షాన పోరాటంచేస్తున్న కవితకు అన్నివర్గాల నుండి సంపూర్ణమద్దతు వస్తుండగా, రాష్ట్రంలో జాగృతి, కాంగ్రెస్, బిజెపి మినహా ఇతరపార్టీలు అంతర్ధానం అవుతాయని వివరించారు.

భారీ ధరపలికిన దుర్గమ్మ లడ్డూ

చిన్నశంకరంపేట, అక్టోబరు 4, ప్రభాతవార్త: దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని చిన్నశంకరంపేట పట్టణంలో యువజన సంఘం ఆధ్వర్యంలో దుర్గామాత అమ్మవారిని ప్రతిష్ఠించారు. నవరాత్రులు విశేష పూజలందుకున్న దుర్గమ్మను శుక్రవారం నిమజ్జనంచేశారు. అమ్మవారి లడ్డూను వేలంపాట వేయగా ఎన్ఆర్ఐ చంద్రశేఖర్ రూ. 1,21,000వేల రుపాయలకు దక్కించుకున్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన దేవేందర్‌రెడ్డి

చిన్నశంకరంపేట, అక్టోబరు 4, ప్రభాతవార్త: మండలపరిధిలోని జంగరాయి గ్రామానికి చెందిన కంసమ్మ ఇటీవల మృతి చెందగా ఈవిషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దేవేందర్‌రెడ్డి శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రాజు, నాయకులు లక్ష్మారెడ్డి, కుమార్‌గౌడ్, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

ఖాజాపూర్‌లో తాగునీటి ఎద్దడి

-ఖాళీ బిందెలతో మహిళల నిరసన

ఖాజాపూర్‌లో తాగునీటి బిందెలతో మహిళలు నిరసన వ్యక్తంచేస్తున్న దృశ్యం

సిర్గాపూర్, అక్టోబరు 4, ప్రభాతవార్త: మండలపరిధిలోని ఖాజాపూర్‌లో తాగునీటి ఎద్దడి ఏర్పడంతో ప్రజలు తాగునీటికోసం తహతహలాడుతున్నారు. శనివారం గ్రామ మహిళలు పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ అలక్ష్యం మూలంగానే గ్రామంలో నీటి ఎద్దడి నెలకొందని మహిళలు ఆగ్రహం వ్యక్తంచేశారు. తాగునీటి సమస్య తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి వినతిచేస్తే మహిళలు అని కూడా చూడకుండా దురుసుగా మాట్లాడుతున్నాడని, పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తూ ఖాళీ బిందెలతో ధర్నాకు దిగి నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలోని మంచినీటి పథకం బోర్లు ఏ ఒక్కటీ పనిచేయడం లేదని, మిషన్ భగీరథ నీరు గ్రామానికి సరఫరా కావడం లేదని మహిళలు ఆగ్రహం వ్యక్తంచేశారు. అధికారులను గ్రామస్థులు ఘెరావ్ చేయడంతో విషయం తెలుసుకున్న ఎస్ఐ మహేష్ సంఘటన స్థలానికి చేరుకుని నీటిసమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని పంచాయతీ కార్యదర్శితో ప్రజలకు హామి ఇచ్చి ప్రజలు ధర్నాను విరమించేలా చేశారు. గ్రామంలో సింగిల్ ఫేజ్ మోటార్లు బిగించాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకుంటే పెద్ద ఎత్తున నిరసనకు దిగుతామని గ్రామస్థులు హెచ్చరించారు.

యువత చెడు అలవాట్లకు బానిస కావొద్దు

అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

సిద్దిపేట అర్బన్, అక్టోబరు 4, ప్రభాతవార్త: ఆధ్యాత్మిక కార్యక్రమాలలో యువత ముందంజలో ఉండి అమ్మవారి పూజాకార్యక్రమాలు ఆధ్యాత్మికకార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పలుగ్రామాలలో శనివారం ఆయన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మాట్లాడారు. యువత చెడు అలవాట్లకు బానిసకావొద్దన్నారు. అనంతరం రాజేశ్వర్‌రెడ్డిని మండపాల నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

-సిపిఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సందబోయిన ఎల్లయ్య

మాట్లాడుతున్న సందబోయిన ఎల్లయ్య

గజ్వేల్, అక్టోబరు 4, ప్రభాతవార్త: ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్‌ను శాస్త్రబద్ధంగా సర్వే చేయాలని, 2013 భూసేకరణచట్టం అమలుచేయాలని ఈనెల 6న హెచ్ఎండిఎ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను జయప్రదంచేయాలని సిపిఐఎం పార్టీ సిద్దిపేటజిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సందబోయిన ఎల్లయ్య పిలుపునిచ్చారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల నుండి 20 గ్రామాల పరిధిలో ట్రిపుల్ ఆర్ రోడ్డు వెళ్తుందని, దీనిని సమగ్రంగా అలైన్మెంట్ చేయాలని డిమాండ్‌చేశారు. పెద్దలభూముల జోలికిపోకుండా పేదరైతులను రోడ్డు మీద పడేసేవిధంగా రింగ్ రోడ్డు అలైన్మెంట్ మార్చడం జరిగిందన్నారు. ప్రభుత్వ అధికారులు రైతులకు భూములు పోతున్నాయని నోటీసులు ఇవ్వడం జరుగుతుందని, కానీ నష్టపరిహారం విషయంలో స్పష్టత ఇవ్వడంలేదని అన్నారు. రైతులందరికీ భూమికి బదులు భూమి ఇవ్వాలని, 2013 భూసేకరణచట్టం ప్రకారం గ్రామాల్లో సభలు నిర్వహించి 80శాతం మంది ఆమోదం చేస్తేనే భూసేకరణ నిర్వహించాలని, కానీ ఇక్కడ గ్రామసభలు నిర్వహించకుండా రైతులను మోసంచేయడం జరుగుతుందన్నారు. సిపిఎంపార్టీ రాష్ట్రకమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాకు భూములు కోల్పోతున్న రైతులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎంపార్టీ నాయకులు బండ్ల స్వామి, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత ఆశీస్సులు గ్రామప్రజలపై ఉండాలి

-బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి రామచంద్రం

రాయపోల్, అక్టోబరు 4, ప్రభాతవార్త: దుర్గామాత ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని బిజెపి సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి గజ్వేల్ రామచంద్రం అన్నారు. శనివారం రాయపోల్ మండల పరిధిలోని అనాజీపూర్ గ్రామంలో యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీదేవీశరన్నవరాత్రుల ఉత్సవాలకు తనవంతు సహాయంగా గజ్వేల్ రామచంద్రం రూ.10111 అందజేసారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, లోకమాత అయినటువంటి శ్రీదుర్గామాత ఆశీస్సులు గ్రామప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యలతో జీవించాలని అన్నారు.

ఉజ్జలంపాడు.. ఉద్యోగాల గూడు..

-ఆరు ఉద్యోగాలు అతడికే

-ప్రస్తుతం గ్రూప్ 2లో సబ్‌రిజిస్ట్రార్‌గా ఎంపిక

మనోహర్‌రావును సన్మానిస్తున్న శ్రేయోభిలాషులు

నారాయణఖేడ్, అక్టోబరు 4, ప్రభాతవార్త: ఈరోజుల్లో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలంటే కత్తిమీద సాములాంటిదే. పోటీ ప్రపంచంలో తట్టుకోవడం చాలా కష్టంగా మారింది. మారుమూలప్రాంతమైన నారాయణఖేడ్ నియోజకవర్గం ఉజ్జలంపాడుకు చెందిన మనోహర్ ఏకంగా ఆరు ఉద్యోగాల్లో రాష్ట్రర్యాంకులు సాధించడం ఈప్రాంతానికి గర్వకారణం అని చాలామంది మేధావులు కొనియాడారు. మారుమూల ప్రాంతంలో ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి కష్టపడి ఏ కోచింగ్ లేకుండా ఏకంగా 6 రాష్ట్రర్యాంకుల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతో పలువురు ఆనందం వ్యక్తంచేశారు.

గజ్వేల్‌లో ఆర్ఎస్ఎస్ పథసంచాలన్

గజ్వేల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు

గజ్వేల్, అక్టోబరు 4, ప్రభాతవార్త: గజ్వేల్‌పట్టణంలో శనివారం రాష్ట్రీయస్వయంసేవక్‌సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో స్వయం సేవకులు నగర వీధులలో కవాతు నిర్వహించడం జరిగింది. అనంతరం స్థానిక ఐటిసికార్యాలయం వెనుకగల మైదానంలో సమారోహ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్థోపెడిక్ డాక్టర్ మంద సాయినాథ్‌రెడ్డి, ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సహకార్యవాహ ఉప్పలంచ మల్లికార్జున్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ స్థాపించి వందసంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వయంసేవకులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోకి ఆర్ఎస్ఎస్ వెళ్ళాలని ప్రతి ఒక్కరూ ఆర్ఎస్ఎస్ గురించి తెలుసుకోవాలని, చిన్నవయసు నుండే చిన్నారులకు దేశభక్తి పెంచే విధంగా తల్లిదండ్రులు కృషిచేయాలని అన్నారు. హిందూ సమాజం జాగృతం కావాలని ప్రతి ఒక్కరు దేశభక్తిని, దైవభక్తిని కలిగి ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సామాజిక సమస్తవిధిగా ప్రాంత అధ్యక్షులు డాక్టర్ నరేష్‌బాబు, స్వయంసేవకులు, మహిళలు, వివిధసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.